Krishna STUDIOS
1972
శ్రీకాంత్ ప్రొడక్షన్స్
శభాష్ వదినా
నిర్మాతలు సుందర్‌లాల్ నహతా - సౌందప్పన్.
దర్శకత్వం. ఎం. మల్లికార్జునరావు.
ఈస్టిండియా రిలీజ్
MOULIS

ఒక ఊరు. ఆ ఊళ్ళో భూషయ్య-అని ఒక కామందు. ఆయనకు ఇద్దరు పిల్లలు. పెద్దవాడు బ్రహ్మానందం. చిన్నమ్మాయి కృష్ణవేణి. కృష్ణవేణి పెళ్ళీడుకొచ్చిన పిల్ల. బ్రహ్మానందానికి పెళ్ళయింది. అతని పెళ్ళాంపేరు దుర్గ. మాటల్లోనూ, చేతల్లోనూకూడా ఆమె దుర్గే. భార్య-అంటే బ్రహ్మానందానికి హడలు. దుర్గ తండ్రిపేరు బైరాగి. దుర్గ భూషయ్యగారి యింటికి కోడలుగా వచ్చిననాటనుంచీ ఆ యింట్లోనే తిష్ఠవేసి ఉండిపోయాడు బైరాగి.

ఆ ఊళ్ళో మన కథకు సంబంధించిన మరికొందరు వ్యక్తులున్నారు. అందులో ముఖ్యమైనవారు-రామయ్య, బాలయ్య, ధర్మయ్య, గోపీ.

రామయ్య ఒక చిన్న భూస్వామి. రాధ అన్న చెల్లెలు తప్ప అతనికి ముందూ-వెనుకా ఎవ్వరూ లేరు.

బాలయ్య ఒక చిన్న జమిందారు. ఆ చుట్టుప్రక్కల్లో బాగాడబ్బున్నవాడు ఒక్క బాలయ్యే. రామయ్యా, బాలయ్యా ప్రాణస్నేహితులు

ఇకపోతే – ధర్మయ్యా, గోపీ అన్నదమ్ములు. ధర్మయ్యకు తమ్ముడంటేప్రాణం. తానెన్నియిబ్బందులుపడ్డా, తమ్ముణ్ణిమాత్రంబాగాచదివించి. వృద్ధిలోకి తీసుకురావాలని ఆయన తహతహ.. గోపీకూడా చాలా బుద్ధిమంతుడు. ప్రక్కనున్న పట్టణంలోని కాలేజిలో చదువుకుంటున్నాడు.

గోపీ..రాధా చిన్నతనంనుంచీ ఒకే ఊళ్ళో....ఒకే వీధిలో పుట్టి పెరిగిన వాళ్ళవడంమూలాన్ని. పెద్దయ్యాక ప్రేమలో పడ్డారు. మంచిదే, కానీ, జమీందారు బాలయ్యకూడా తన స్నేహితుడు రామయ్య చెల్లెలు రాధమీద మనసుంది. అక్కడే వచ్చింది చిక్కు

రామయ్యా, బాలయ్యా స్వతహాగా ఎంత మంచివారయినా, ఆ యిదరికీ జూదమాడమన్న ఒక గొప్ప వ్యసనముంది. వారికితోడు బైరాగి ఊళ్ళోనిమరికొందరు పేకాటరాయుళ్ళూ, వీళ్ళూకలిసి, వీలున్నప్పుడల్లా పేకాటలోపడి, మునిగిపోతూంటారు. వందలు పోగొట్టుకున్న రోజులున్నాయి. వేలు పోగొట్టుకున్న రోజులున్నాయి. డబ్బుల్లేనినాడు ఈ ముఠాలో కొందరు ఉంగరాలూ, వాచీలు, చివరకు తొడుక్కున్న టెరిలిన్ షర్టులుకూడా ఒడ్డిన వాళ్ళున్నారు.

కాలక్రమంలో రామయ్య, భూషయ్యగారి అమ్మాయి కృష్ణవేణిని పెళ్ళి చేసుకున్నాడు. కృష్ణవేణి అదుపాజ్ఞల్లో పెరిగినపిల్లవడం మూలాన్ని

తన కాపురాన్ని చక్కగా దిద్దుకుంటూంది. భార్యా-భర్తల్లో ఎప్పుడయినా అభిప్రాయభేదంకలిగిందంటే, అదిరామయ్య ఆడే జూదంవల్లేసంభవించేది.

బ్రహ్మానందం సంగతి మనకు తెలుసు. దుర్గ అతని భర్త- అతడు దుర్గ భార్యగా కాలం వెళ్ళబుచ్చుతున్నాడు-పాపం. దుర్గకు ఒకే ఒక ఆశ. తన తండ్రి బైరాగిని ఎలాగయినా పేకాట ఆడకుండాచేయాలని. ఒకనాడు తనఆశను బ్రహ్మానందంతో చెప్పుకుంది. దాన్ని బ్రహ్మానందం తీర్చిననాడు తాను నిజంగా అతనికి భార్యకాదు, దాసినై పోతానంది. బ్రహ్మానందం ఎన్నో పథకాలు వేశాడు. ఏమీ లాభం లేకపోయింది. దేవుడికయినాదెబ్బే గురువనుకుని వెళ్ళి, పోలీసులకు ఈ ముతా సంగతి విన్నవించాడు.

రామయ్యనూ, బాలయ్యనూ, బైరాగినీ అందరినీ అరెస్టు చేశారు. భూషయ్యగారికి తల తీసేసినంత అవమానం జరిగింది. కూతురి యింటికెళ్ళి,'ఈ జూదగాడి కొంపలో నీవెందుకు? మనయింటికి పోదాం రామ్మా!' అన్నాడు. కృష్ణవేణి గృహిణి. ఇల్లాలు. ఆదర్శయువతి. తండ్రిని సముదాయించి పంపించింది. ధర్మయ్యగారిని పట్టణం పంపి, చెల్లించవలసిన జరిమానా చెల్లింపజేసి, రామయ్యను విడిపించుకుంది.

జైలునుంచి రామయ్యా, బాలయ్యా కలిసే వచ్చారు యింటికి. కృష్ణవేణి వినయంగానే బుద్ధిచెప్పింది. 'ఇంటికి పెద్ద! పెళ్ళిగాని ఆడపిల్ల యింట్లో ఉంది. మంచీ చెడూ ఆలోచించకుండా, ఇలా అపఖ్యాతిపాలైతే, రాధను చేసుకోడానికి ఎవరు ముందుకు వస్తారు?" అని మందలించింది.

ఇన్నాళ్ళూ తన మనసులో ఉంచుకున్న మాటను బాలయ్య ఆనాడు అన్నాడు. "రాధను గురించి మీరేమీ బెంగ పెట్టుకోనక్కరలేదు. రాధను నేను చేసుకుంటాను!" అన్నాడు బాలయ్య. కానీ రామయ్య ఒప్పుకోలేదు. 'ఏమైనా సరే! నా చెల్లెల్ని ఒక జూదగాడికియివ్వను!' అన్నాడురామయ్య. మాటా మాటా పెరిగింది. ప్రాణస్నేహితులిద్దరూ విడిపోయారు. 'రాధకు తగ్గ వరుణ్ణి నీవే నిర్ణయించు. మంచి ముహూర్తం చూసి పెళ్లి చేసేద్దాం అన్నాడు రామయ్య-కృష్ణవేణితో కృష్ణవేణి బహు సంబరపడింది.

జరిగిన అవమానంతో బైరాగి నిజంగా పేకాట ఆడ్డం మానేశాడు.

ఒకనాడు బాలయ్య గుమాస్తా రామయ్య యింటికి వచ్చి- "బాబూ! మా బాబు బెంగతో తిండీ, తీర్థం మానేశాడు. నువ్వయినా వచ్చి కాస్త

సచ్చిచెప్పి పుణ్యం కట్టుకో" అన్నాడు ఎంత చెప్తా, బాలయ్య రామయ్యకు బాల్యస్నేహితుడు. రామయ్య గుమాస్తాతో వెళ్ళాడు.

బాలయ్య మళ్ళీ 'రాధను నాకిచ్చి పెళ్ళిచెయ్'! అన్నాడు. రామయ్య అదిమాత్రం జరగదన్నాడు. అయితే నాబాకీ తీర్చెయ్యమన్నాడు బాలయ్య. బాకీ–అంటే వందా.... వెయ్యా! ముప్పైవేలు. ఆస్తి మొత్తం అమ్మితేగాని ఆ అప్పుతీరదు. ఆస్తి అమ్మడానికే నిశ్చయించుకున్నాడు రామయ్య. నేనే కొంటానన్నాడు బాలయ్య. గుమాస్తా ధర నిర్ణయించాడు యాభై వేలు: అప్పుపోను మిగిలిన ఇరవై వేలూ రామయ్య ముఖాన పారేశాడు బాలయ్య.

సరిగా ఆ క్షణంలోనే–కృష్ణవేణి రాధ పెళ్ళిని గోపితో నిశ్చయించింది. ముహూర్తం మంచిదవడం మూలాన్ని అప్పటికప్పుడే నిశ్చితార్థం జరిపిద్దామనుకున్నారు–కృష్ణవేణీ, ధర్మయ్యా. ధర్మయ్య చుట్టాల్నీ పక్కాల్నీ తీసుకురావడానికి వెళ్ళాడు.

బాలయ్యతో తెగతెంపులు చేసుకుని రామయ్య తన యింటికి బయలేరబోతూంటే, బాలయ్య ఆపాడు. "నీ దగ్గరా డబ్బుంది. నా దగ్గరా డబ్బుంది. దమ్ముంటే ఆడదాంరా!" అన్నాడు బాలయ్య. త్రాగుడుతర్వాత జూదానికి మించిన వ్యసనంలేదుగా? రామయ్య సరేనన్నాడు. ఆడాడు. మొత్తం ఓడిపోయాడు. విజయగర్వంతో బాలయ్య మరో సవాల్‌చేశాడు "నా ఆస్తి మొత్తం పది లక్షలుంటుంది. అంతట్నీ పందెంగా ఒడ్డుతాను రాధను నాకిచ్చి పెళ్ళి చేస్తాను – అనే ఒక్క–మాటను నువ్వు పందెంగ ఒడ్డు. నేను గెలిస్తే రాధను పెళ్ళి చేసుకుంటాను. నువ్వు గెలిస్తే నా ఆ మొత్తం నీకిచ్చేసి, నేనీవూరే విడిచిపెట్టిపోతాను" అన్నాడు బాలయ్య రామయ్య హృదయంలో ఒక సంకుల సమరంచెలరేగింది. చెడేగెలిచింది సరేనని మళ్ళీ ముక్కలు కలిపాడు. మళ్ళీ ఓడిపోయాడు.

రామయ్య యింట్లో బంధువర్గమంతా గుమికూడి, అంతా రామయ్య రాకకోసం ఎదురుచూస్తున్నారు. రాధకు గోపీ తగిన వరుడని అందరూ మెచ్చుకున్నారు. ఆ పరిస్థితుల్లో రామయ్య తన యింట అడుగు పెట్టాడు

తర్వాత ఏం జరిగింది? కృష్ణవేణిని అందరూ "శభాష్ వదినా!" అ ఎందుకు మెచ్చుకున్నారు? అంటే-మీరంతా మిగిలిన కథను వెండి తెరపై చూడాల్సి ఉంటుంది మరి!...

"శ భా ష్ వ ది నా"

పా ట లు

పాట నెం. 1

రచన : కొసరాజు　　　　పాడినది : ఎల్. ఆర్. ఈశ్వరి & వసంత

కల్యాణి అండ్ రాధ

సాకి : అమ్మరో మాయమ్మ గౌరమ్మా - నీవు
ఆ-శ క్తివి కావ గౌరమ్మా - మమ్ము
కాపాడు దేవతవు నీవమ్మ -

ప॥　దండాలు దండాలు ఓ యమ్మా
కోటి దండాలు నీకో గౌరమ్మా
మమ్ము కాపాడు దేవతవు నీవమ్మా

చ॥　పిలిచితే దయజూపి పలికేవు
తలచితే వెన్నాని నిలిచేవు
కొలిచేటి వారికి కొంగుబంగారమై
కోరికలు తీర్చేటి జగదంబవూ
ఈశ్వరివే జగదీశ్వరివే
మహిమజూపు పరమేశ్వరివే
వేయి రూపులతో భువిపై వెలసిన
కాళివైన కామేశ్వరివే ॥
ఉగ్రముగా నువ్ హుంకరించితే
కన్నుల నిప్పులు రాలుగదే
శాంతముతో నువ్ చల్లగచూస్తే
కనకవర్షమూ కురింపుగదే
చేదుకో దుర్గమ్మ చేదుకోవే
ఆదుకో మాయమ్మ ఆదుకోవే....

పాట నెం. 2

రచన : ఆత్రేయ   పాడినది : సుశీల

కృష్ణవేణి :

కలకాలం వెలగాలి అనురాగ దీపమూ
కళకళలాడాలి అనుకూల జీవనమూ ॥
చూసుకోవాలి నా సొగసు నీ కళ్ళలో
సోలిపోవాలి నీ వలపు కౌగిళ్ళలో
వెన్నెలకు జాబిలికీ ఉన్న నేస్తమూ – మనలో
వేళపాళలేనిదై విరియాలి నిత్యమూ ॥
కుడికాలు పెట్టినిల్లు కోవెలేకావాలి
కోరి చేసుకున్న నువ్వే దైవంగా నిలవాలి
నా సిగలో నీ నవ్వే పువ్వుగా కులకాలి
నీ ఒడిలో నా బిడుకుచినుకు ముత్యంగా మారాలి ॥
చేలు పెరగాలి పచ్చగా నీ చేతిలో
చెలిమి పండాలి మస్తుగా నీ చలువలో
ముద్దుచేసి తినిపించే ముద్దముద్దకూ – తీరని
మోజులే పెరగాలి రోజూ రోజుకూ

పాట నెం. 3

రచన : ఆత్రేయ   పాడినవారు : యస్. పి. బాలసుబ్రమణ
                                              యస్. జానకి

గోపి : వెచ్చ వెచ్చని నీ ఒడిలో
కమ్మ కమ్మని కధలెన్నో చెప్పుకుందామా
రాధ : నిన్నమొన్నటి కలలన్నీ
నేటినుంచీ నిజంచేసి చూసుకుందామా ॥వెచ్చవెచ
రాధ : నీ మాట ఏదో మత్తుజల్లి మనసునే గమ్మత్తు చేసింది
గోపి : నీ చూపు నన్ను చుట్టు ముట్టి సోయగంతో కట్టివేసింది
కన్నెపిల్ల కట్టుబాటు కౌగిలింతలో సడలిపోయింది

ాధ : సడలిపోని రాగబంధం చల్లచల్లగ అల్లుకుంటుంది ॥వెచ్చ॥
ళీల గోపి : నీ నీలికురుల వాలుజడలో మల్లెపూవై వూయలూగాలి
రాధ : నీ చిలిపినవ్వుల వెన్నెలందు కలువనై నే పులకరించాలి
గోపి : పడుచుదనం పందెమెట్టి వలపుజూదం ఆడుకోవాలి
రాధ : నాకునువ్వు నీకునేను రోజురోజా ఓడిపోవాలి ।వెచ్చ॥

పాట నెం. 4

చన : దాశరధి పాడినవారు : యల్. ఆర్. ఈశ్వరి, వసంత

శ్వర్ : యేమి భోగమేమి భాగ్యము
నా సామిరంగ, పండింది నీ అదృష్టము।
ఓ పూలరంగ। అందిందీ నీకు స్వర్గము।
వెతుక్కుంటు వచ్చిందీ విజయం నేడే
నీ వాకిట వాలిందీ స్వర్గం నేడే

ణి : మోసంతో వచ్చిందీ విజయంకాదు
పందెంలో గెలిచిందీ ధర్మంకాదు

ర్: జలసాగా బ్రతుకుటకు కలిమికావాలి
వలపులకు కన్నెపిల్ల చెలిమికావాలి

ణి : కష్టపడక దొరికిందీ కలిమి అవుతుందా
యిష్టపడని చెలిపొందు చెలిమి అవుతుందా

ర్: నీతి నియమాలన్నీ నీ కెందుకు
ఆనందం అనుభవించ రాముందు

రి : కళ్ళకుందు రహదారి కనపడుతుంటే
కళ్లుమూసి పెడదారిన పడతావెందుకు ?
చ ॥యేమి భోగ॥

-: తారాగణం :-

K. R. విజయ, హరనాథ్, కృష్ణంరాజు, రాజబాబు

చంద్రమోహన్, ధూళిపాళ, అల్లు రామలింగయ్య

రావి కొండలరావు, సాక్షి రంగారావు, అనిత, రమాప్రభ

మాలతి, శకుంతల, ఇందిర, జానకి (జూ) మొ॥వారు.

★

-: టెక్నీషియన్లు :-

మాటలు : రాజశ్రీ
పాటలు : ఆత్రేయ, కొసరాజు, దాశరథి
సంగీతం : కె. వి. మహదేవన్
అసోసియేట్ : పుహళేంది
నేపథ్య గాయనీ గాయకులు : పి. సుశీల, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, యల్. ఆర్. ఈశ్వరి, వసంత
పాటలు రికార్డింగ్ అండ్ రీ రికార్డింగ్ : ఎ. ఆర్. స్వామినాథన్ (విజయా గార్డెన్స్
కళ : సోమనాథ్
దుస్తులు : నటరాజన్, పిచ్చికణ్ణు, సుందరం, బ్రహ్మనందం
అలంకరణ : వెంకటేశ్వరరావు, రాజన్, కృష్ణ
స్టిల్సు : బౌనా
స్టంట్ మాస్టర్ : జూడో రత్నం
నృత్యదర్శకులు : చిన్ని-సంపత్
ప్రొడక్షన్ కంట్రోలర్ : దొడ్డణ్ణ
ప్రొడక్షన్ మేనేజర్ : యస్. కె. మోహన్‌రావు
సహాయదర్శకులు : కోటేశ్వరరావు, యస్. కృష్ణారావు
అసోసియేట్ డైరెక్టర్ : వి. యస్. రంగస్వామి
డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ : ఎల్లప
స్టూడియో : వీన

నిర్మాతలు : సుందర్‌లాల్ నహతా - సౌండప్పన్

దర్శకత్వం : M. మల్లికార్జునరావు

... డిస్ట్రిబ్యూటర్స్ : ఈస్టిండియా ...